# స్త్రీ మనసు

—ఎస్. ఆర్. శేషుబాబు

రజనీకాంత్ కాలేజీ ఆవరణలో కాలు పెట్టాడు అంతా అయోమయంగా వుంది. అప్పుడే హైస్కూలు చదువులు విడచి కాలేజీ చదువులకోసం వచ్చిన రజనీకాంత్ ఈ కాలేజీవాతావరణంలో ఒక వింత మనిషిలా వున్నాడు. ఎక్కడ చూసినా టైట్‌ప్యాంట్లు. చెవులుదాటి పోయిన హెయిర్స్ అంత సుందర గోళంగావుంది! నాలుగు వారాలు అలిగి అన్నం సరిగా తినకుండా స్ట్రయిక్ చేయడంవలన వాళ్ళనాన్నగారు కుట్టించిన అరడజను టెర్లిన్ టైట్ ప్యాంట్లు వేసుకోవడం మరచిపోయిన వైనం జ్ఞాపకమొచ్చి నొచ్చుకున్నాడు.

రోజులు గడుస్తున్నాయి. వేసవిలో కరిగిపోయే మంచుగడ్డలా ఆ రోజు రజనీకాంత్‌కు అమ్మ నాన్నల మీదకు మనసుపోయింది. తను ఇక్కడ కొచ్చే రోజున అమ్మానాన్నల హితోపదేశం జ్ఞాపకమొచ్చింది.

"ఒరేయ్ రజనీ హైదరాబాదులో అంతా మోసంచేస్తారట నీ వసలేనోట్లో నాలుకలేని సన్యాసివి, ఎలా మసలు కుంటావో ఏమో", అమ్మ తలంటుతూ చెపుతుంటే నిజంగా కన్నకొడుకు ఎంత తెలివిగలవాడయినా కన్నతల్లి అమాయకుడనే చెప్పుకునే ఆనందం ఆమె కళ్ళలో కనిపించింది.

"చూడు రజనీ ఆవకాయ, ఉసిరి కాయ పచ్చళ్ళు ఈ సంచిలో పెడుతున్నా- జాగ్రత్త, రైల్లో ఒకచోట పెట్టుకో, అటూ ఇటూ పడేస్తే మూతె కాస్త ఒలికి పోతుంది" అక్కడ కెళ్ళిన తరువాత తీసి ఒక ప్రక్కన పెట్టుకొని అనుమానం వీటని కాకకు! మైలపడి పోతయ్" సంచిలో సామాను సర్దుతూ అమ్మ

అమ్మా నేను కాకులు దూరని కారడవికీగాదు, చీమలుదూరని చిట్టడవికీగాదుగా వెళ్ళేది పెద్ద మహానగరానికి వెళుతున్నాను ఇవన్నీ ఎందుకు చెప్పు. అంతా నీ చాదస్తం కాకపోతే అన్నాగానీ అతనిమాట వినిపించుకోకుండా దగ్గరుండి అన్నీ చక్కగా ఒక సంసారానికి సరిపోయేటంత సామాను తయారుచేసింది. దాంతో తండ్రి మండి పడ్డాడు.

"ఏమిటే, వాడితోపాటే నీవూ ప్రయాణమయ్యావా వెధవది వాడు ఒక్కడుంటాసికే, పెద్ద అక్కడేదోమన స్వంతఇల్లున్నట్లు ఓ బండి సామాను తయారుచేశావ్." రజనీకాంత్ నాన్నగారి విసుర్లు.

అసలాయన అలా చిర్రుబుర్రుగా వుండటాన్కి కారణం లేక పోలేదు. పట్నంలో రజనీకాంత్ చదవటం అసలాయనకు సుతరామూ ఇష్టంలేదు చదివిన స్కూలు ఫైనలు చాలు బుద్ధిగా వున్న వూళ్ళోనేవుండి తాతముత్తాతలు సంపాదించిన పాతికెకరాల బంగారం పండే భూమిని చూసుకుంటూ వుండమన్నాడు. కానీ తల్లి మాణిక్యాంబగారు మాత్రం కొడుకు పై చదువులు చదవాలని, కలెక్టర్ కావాలని ఆమె గాల్లోనే మేడలు కట్టింది. పట్టుబట్టి కొడుకును పట్నం పంపడానికి భర్తను ఒప్పించింది.

భార్య పట్టుబట్టడంతో మరీ బిగదీసుకోవడం మంచిది. గాదని గ్రహించిన పరంధాములు" ఒరే వెధవా అక్కడ వెర్రివేషాలేమీ వేయక బుద్ధిగా చదువుకో", అంటూ గీతోపదేశం చేసిన కృష్ణుడిలా పోజుపెట్టి" ఊ కానియ్ ప్రయాణానికి కావాల్సిన వేమిటో సర్దుకొని తగులబడు" అంటున్న నాన్నగారిదగ్గర సెలవు తీసుకొని బయలుదేరాడు రజనీకాంత్.

★ ★ ★

ఒకరోజు అంటే కాలేజీ వార్షికోత్సవంరోజున తన మిత్రబృందమంతా కలిసి ఓకప్ని స్టేజీబలవంతంగా ఎక్కించి మైకు ముందు నిలబెట్టి "శ్రీ రజనీకాంత్" ది గ్రేట్ వెల్ రీడ్ హిజ్ లిరిక్స్" అంటు చెప్పి ఒక్కగంతులో వాడు క్రిందకుదూకి అతన్నమాంతం ఎత్తుకొని సేజిమీదనిలబెట్టాడు: దాంతో రజనీకాంత్‌కి నోట్లో పచ్చివెలక్కాయ పడినంత పనయింది. కాదని స్టేజీ దిగితే ప్రిస్టేజి పోతుందనుకొని క్రొత్తగా వ్రాసిన రెండు పద్యాలుంటే కళ్ళు మూసుకొని గడగడా చదివేసి ఒక్క సెకండుకూడ ఆలస్యంలేకుండా స్టేజిదిగి క్రిందకొచ్చి ఆడియన్స్‌లో కూర్చున్నాడు.

ఇప్పుడు శ్రీ రజనికాంత్ మామూలురజనీకాంత్ కాదు కవిగారని కాలేజీ

(తరువాయి 14వ పుటలో)

# స్త్రీ మనసు

(౭వ పుట నుండి)

అంతా తెలిసిపోయింది అదివరకు అతన్ని హేళన చేసిన మిత్రులే కొందరు దరిచేరి కవిత్వాన్ని మెచ్చుకుంటున్నారు, ఇప్పుడు కాలేజీలో నోటెడ్ కాండిడేట్ అయ్యాడు. రజనీకాంత్

ఆదిజరిగిన రెండోరోజు రజనీకాంత్ రూములో కూర్చుని షేవింగ్ చేసుకుంటున్న సమయంలో "రజనీకాంత్ గారూ... అన్న పిలుపువిని, ఎవరనుకున్నాడు. 'మరలా' 'రజనీకాంత్ గారూ... వీణ మీటినట్లు పిలుస్తున్న ఈ స్త్రీ కంఠం యెవరిది. అనుకుంటూ బయటకొచ్చిన రజనీ ఒక్కక్షణం నిశ్చేష్టుడయ్యాడు. వసంత... అ... వసంత తన రూంకి రావడమా...... రండి...రండి...... ఇలా కూర్చోండి అంటూ ప్రక్కనవున్న ఓ డొక్కుకుర్చీ చూపించాడు. ముసిముసి నవ్వులతో వెళ్ళి వసంత కూర్చొని.

"మీరు చాలాబాగా వ్రాస్తారండి. నిన్నమీరు చదివిన ఆరెండు గేయాలూ చాలా ఉదాత్తమైనవి.

అబ్బే... మీరు మొహమాటం లేకుండా పొగిడేస్తున్నారు ఉబుసుపోక రాసుకున్నవి అవి.

సంభాషణ మారుస్తూ మీదేవూరండి మీ నాన్నగారేం చేస్తుంటారు. అంటూ వివరాలు సేకరణకు తయారయ్యాడు రజనీకాంత్.

వూరు విజయవాడ, మా నాన్నగారు అక్కడే రైల్వేలో పనిచేస్తున్నారు' నేనిక్కడ మా అక్కయ్యగారింట్లో వుండి చదువుకుంటున్నాను. అలా సాగిపోతున్న వాళ్ళసంభాషణ గడియారం తొమ్మిదిగంటలు కొట్టడంతో టక్కున ఆగింది.

కాలేజీకి టైం అవుతుంది. సాయంకాలము పబ్లిక్ గార్డెనుకి వెళదాం, త్వరగావచ్చిరూంలోనేవుండండిఅంటూ హైహీల్సు టకటక లాడిస్తూ వెళ్ళింది వసంత,

సాయంకాలం ఒక పిరియడ్ ఎగగొట్టి ముందుగానే రూంచేరి టాయ్‌లెట్ ప్రారంభించాడు షుమారు గంటసేపు టాయ్‌లెట్ చేసుకున్నతరువాత ప్రక్కయింటినుంచి ఇంగ్లీషు పేపరు తెప్పించుకొని గదిముందువున్న డొక్కుకర్చీలో కూర్చొని పేపరు చూడటం మొదలెట్టాడు. అంతలో వసంత రానేవచ్చింది, ఇద్దరుకలిసి రిక్షాఎక్కి పబ్లిక్ గార్డెన్స్ చేరారు. బోటుషైరు చేసే సరసుదగ్గరగా ఒక చెట్టుక్రింద కూర్చొని సరసులోవున్న తామరపువ్వు చూస్తున్నారు, ఎదురుగా రెండు బాతులు జంటగా నీళ్ళలో ఈదుతున్నాయి. "ఆ సంతోషాన్ని మనిద్దరం పంచుకోగలమా వసంతా" అంటున్న రజనీకాంత్ ఒళ్ళోతలపెట్టి "మీరుధైర్యంగా నన్నాహ్వానిస్తే తప్పకవస్తాను" అంటు అతనిమెడచుట్టూ తనరెండు చేతులు ఉంచి, ఆతని పెదవులకు తనపెదవులు నందించింది అప్పటివరకూ పోటీపడుతూఈదుతున్న బాతులురెండూ ఈ దృశ్యాన్నిచూసి అవిరెండూ ఏకమైపోయినాయి.

ఆవేళను చే రజనీకాంత్ వసంతను చూడకుండా ఒక్కక్షణం గడపటానికే భయంగావుంది. పరీక్షలు దగ్గరపడుతున్నాయ్ పుస్తకంవిప్పి చదవాలనిపించడంలేదు.

మరొక రోజు రవీంద్రభారతిలో నాటకంవుంది. వెళదాం రమ్మనికబురు చేసింది అంతే ఇద్దరూ నాటకానికి వెళ్ళారు. నాటకం చాలా ఇంటరెస్టుగా వుంది ఒక్కసారి లైట్లన్నీ ఆర్పివేశారు. వసంత ఆమాంతం రజనీకాంత్ పెదవుల్ని పెనవేసింది. క్షణంలో లైట్లు వెలిగాయి. వసంత సర్దుకొని కూర్చుంది నాటకం అయిపోయినతరువాత ఇద్దరూ కలిసి కామత్‌హోటల్‌కి వెళ్ళారు. రెండు కోకోకోలా అర్డరిచ్చిన రజనీకాంత్‌తో ఆ నాటకంలో రాణి. రాజును రాజును ప్రేమించినమాట నిజమేకాని రాజు ఆమెను పెండ్లిచేసుకుంటాననటం అవివేకం, అందుకే రాణి అతన్ని తిరస్కరించింది ఆతన్ని కేవలం ప్రేమిచిందిగానీ పెళ్ళి చేసుకుంటానని చెప్పలేదు.

బేరర్‌కి బిల్లు చెల్లించి బయటకొచ్చి ఆ తోటలో కూర్చున్నారు ఇద్దరూ. రజనీకాంత్ ఆలోచిస్తున్నాడు ఏమిటి వసంత ఇలా మాట్లాడుతుంది. ప్రేమవేరు. పెండ్లివేరా, ఇక ఆలోచించలేకపోయాడు. బుర్రవేడెక్కింది, ఎలాగో రూంచేరాడు!

జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు ౩-00

సంపాదకుడు .

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి

గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.

పబ్లిక్ పరీక్షలు వారం రోజులున్నాయి. తండ్రిదగ్గరనుంచి లెటరు రావటంలో, ఆయన గీతోపదేశాలు జ్ఞాపకం వచ్చి వెంటనే చదవటం మొదలు పెట్టాడు. తను ఆతల్లికిచ్చినకూటప్రకారం ఫస్టుక్లాసులో పాసవగలడన్న అనుమానం తనని పిచ్చివాడ్ని చేస్తుంది

అనుకున్నట్లుగానే పరీక్షలు పూర్తయినాయి, వసంత తలపుల్తో పరీక్షలు నిరాశా జనకంగానే వ్రాశాడు రజనీకాంత్. పరీక్షలయిన వెంటనే వసంతను కలిశాడు. కానీఇదివరకటిలా మాట్లాడలేదు వసంత, ఏదో మార్పు అర్థం కాలేదు.

వసంతా ఈ శలవుల్లో ఏం చెయ్యాలనుకుంటున్నావ్?

చేయటాని కేముంది మావూరు వెళతాను అంది.

అయితే ఇప్పట్లో మీరు నన్ను కలవరా!

నేనూ, మా వూరు గుంటూరు వెళుతున్నాను. అన్నాడు

లెటర్సు వ్రాస్తూవుంటానుగదా వీలయితే గుంటూరువచ్చి కలుస్తాను. అక్కడ మా బంధువులు వున్నారు.

మీరు విజయవాడ రా కూడదా?

పిలువందే రావటమెలాగా అని ఆలోచిస్తున్నాను.

పిలిచానుగా?

తప్పక వస్తాను,

అయితే ఇంటికివెళ్ళిన తరువాత ఆహ్వానపత్రిక పంపిస్తానులెండి,

రజనీకాంత్ గుంటూరు వెళ్ళాడు. పరీక్షలు బాగా వ్రాయలేదని తెలుసుకున్న పరంధాములుగారుశాపనార్థాలు వర్షన కొంత మిక్కుటంగానే వర్షించారు.

ఆరోజు తలంటుస్నానంచేసి. విజయవాడ ప్రయాణ మయ్యాడు రజనీకాంత్ తన ప్రియ వసంతను కలియటానికి. అంతలో పోస్టుమన్ ఇచ్చిన కవరుచూసి వసంత రాసినదే కావచ్చుననుకుంటూ విప్పాడు. లోపల వెడ్డింగ్ కార్డు కళ్ళు మంత్రాల్లా పనిచేశాయి అక్షరాలమీద.

చి॥ల॥సౌ॥ వసంతకు

చి॥ రామారావు కిచ్చి

విజయవాడ గవర్నరు పేటలో వధువు స్వగృహమందు కళ్యాణం జరుపుటకు పెద్దలు నిశ్చయించినారు... ...... మిగిలిన దేమిటో రజనీకాంత్ కుకనిపించటంలేదు; కళ్ళు తిరిగి నట్లు అయింది. ఆ రోజు రవీంద్రభారతిలో నాటకం చూసిన తరువాత వసంత సంభాషణ జ్ఞాపకం వచ్చింది. ★

---

## జాగృతెప్పుడో ?

— కనోజి లక్ష్మీకాంతం

చీకటి
అంతా చీకటి
విరబోసుకున్న రాక్షసిలాంటి
మర్రిచెట్టు నడక మరో మొలక
తలెత్తనే విషయం
తారుమారైంది
కాలం మారిపోయింది
జాగృతి కనుపించు
చిరుమోహాలు
నడు కట్టి ముందుకొస్తున్నాయి
జెత్తెడుగుడ్డతో నాట్యంచేసి
ఒళ్ళుమ్ముకునే ఉమ్మెత్త పువ్వుల్లో
మత్తుసీసాచేసిన
మెత్తని పెను చీకట్లో
కార్మికుల నెత్తురుతాగే
గుత్తేదారుల కర్కశత్వంలో
నల్లబజారులో మూల్గుతోన్న
ధనదాహకుల ధనపుసంచుల్లోంచి
నల్లత్రాచులా కాలం
నల్లగా మెల్లగా వెలుతోంది
లంచమాశతో బూజేపడుతున్న
ఆఫీసర్ల అధికారాలతో
కాలంమరీ కటిక చీకటవుతోంది
దొరికిందే ఖరకరా, అను
దౌర్భాగ్యులకు ఏ వేళా
తెలియరావడం లేదు
కళ్ళకున్న పొర
చిరిగిపోవడం లేదు
అందుకే దినమంతా
చీకటి కమ్ముతోంది
కారుమబ్బులో నిండిపోతోంది
కానీ. స్వేచ్ఛావాయువుల్తో
వర్షం కురిసే దెప్పుడో
హర్షం కలిగే దెప్పుడో
తిరుగుతోన్న కాలచక్రాచు
చీకటిని కాల్చే దెప్పుడో
పెరుగుతోన్న యువతరం
ముందుకొచ్చే దెప్పుడో
జయజయమని జాగృతికై
శంఖ మెత్తే దెప్పుడో మరి ★

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు
ఇచ్చినయెడల సకాలములో
ప్రింట్ చేసి ఇవ్వబడును
ఉదయా ప్రింటర్స్
ఫోన్: 48173
సుల్తాన్ బజార్, హైదరాబాదు